నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 03, మార్చి 2024 పేజీలు: 04




# ప్రభుత్వ ఆస్పత్రిని హబ్‌గా మార్చిన వైద్యులు..

## డిప్యూటీ డీఎంహెచ్ఓ జన్మదిన వేడుకలు..

- ఆపరేషన్ థియేటర్‌ను హబ్‌గా మార్చిన వైనం..
- ఆటపాటలతో కేక్ కటింగులు..
- రోగులను పట్టించుకోని వైద్యులు..



తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) -మార్చి 02:

**తొర్రూర్ పట్టణ కేంద్రం**లోని వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పనితీరు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్టుగా ఉంది. ఈ ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉన్న వైద్యమందక రోగులు అవస్థలు పడుతున్నారు. ఒక్క రోజుకు ఈ ఆస్పత్రికి 300ల పైనే ఔట్ పేషెంట్లు వస్తారు. అన్ని రోగా లకూ ఒక్కటే మందు అన్న చందగా వైద్యులు ప్రవర్తిస్తున్నారు. ఇక్కడ పనిచేసే వైద్యులు ఇష్టానుసారం మిగతా 2లో..

# అంగన్వాడీ సీడీపీఓ సూపర్‌వైజర్ ఇష్టారాజ్యం



## 15 ఏళ్లుగా ఒకే సెంటర్‌లో పనిచేసిన ఆయాను వేరే సెంటర్‌లో పనిచేయిస్తున్న వైనం..

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్) మార్చి 02:

**తొర్రూర్ పట్టణ కేంద్రం**లో భగత్ సింగ్ నగర్ అంగన్వాడి సెంటర్లో 15 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీ ఆయాను గత ఎనిమిది నెలలుగా వేరే సెంటర్ కు సూపర్వైజర్ సిడిపిఓలు మార్చి అంబేద్కర్ నగర్‌లో ఉన్న అంగన్వాడి సెంటర్‌లో ఆయాను పనిచేయిస్తున్నారని భగత్ సింగ్ నగర్ సెంటర్లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ సుకన్య ఆవేదన వ్యక్తం చేశారు. దీని మూలంగా సెంటర్లో చదువుతున్న పిల్లలను అంగన్వాడి



టీచరుగా పని చేస్తున్న తనను సిడిపిఓ సూపర్వైజర్లు ఇద్దరొకటై ఇబ్బందులకు గురి చేస్తున్నారని సుకన్య పత్రికా ముందు ఆరోపించారు. ఈ అంశంపై సిడిపిఓకు సూపర్వైజర్‌కు పలుమార్లు సుకన్య విన్నవించుకున్న ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారిష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయాను వేరే సెంటర్లో పని చేయించి నా సెంటర్లోనే పని చేస్తున్నట్లు గత ఆరు నెలల నుంచి ఆయాకు జీతం ఇస్తున్నారని వారు తెలిపారు. సుమారు ఎనిమిది నెలల పరిధిలో ఆగస్టు 17 తారీకు నుండి

మిగతా 2లో..

- పనిచేసేది ఓ సెంటర్‌లో.. జీతం తీసుకునేది మరో సెంటర్‌లో..
- సీడీపీఓ, సూపర్‌వైజర్లను ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానాలు..
- కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్ వేడుకోలు..



# బౌరాపూర్ జాతర మీటింగ్ ఎవరి కోసం?

- చెంచు పెద్దలకు ఆహ్వానం లేదా?
- తూతూ మంత్రంగా సాగిన రివ్యూ మీటింగ్..
- మీటింగ్ ఎక్కడ ఏర్పాటు చేశారో ఎమ్మెల్యేకు తెలియని పరిస్థితి?

2లో..






# అంగన్వాడీ సీడీపీఓ సూపర్‌వైజర్ ఇష్టారాజ్యం

(మొదటిపేజీ తరువాయి..)

నేటి వరకు భగత్ సింగ్ నగర అంగన్వాడి సెంటర్ కు ఆయా రాలేదని సిడిపిఓ ను సూప ర్వైజర్‌ను అంగన్వాడి టీచర్ సుకన్య ఈ అంశంపై నిలదీస్తే అక్టోబర్ నెలలో ఐదవ తేదీన ఆయమ్మ అయిన రూప ను సూ పర్వైజర్ సిడిపిఓ ఆఫీసుకు పిలిపించు కొని నాపై తప్పుడు ఫిర్యాదు చేయించి సిడిపిఓ సూపర్వైజర్ నన్ను మానసిక క్షోభకుగురి చేస్తున్నారని వారు తెలిపారు. వీరిద్దరి తిరములంగా తనకు ఆత్మహత్య శరణ్యగా మిగిలిందని సుకన్య పత్రిక ముందు కన్నీళ్ల పర్యంతమయ్యారు. కావున జిల్లా కలెక్టర్ స్పందించి సిడిపిఓ సూపర్వైజర్ తీరుపై విచారణ చేపట్టి వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని సుకన్య కోరారు. ఈ విషయంపై సిడిపిఓ ను సూపర్వైజర్ ను పత్రిక వివరణ కోరగా ఎలాంటి అధికారికమైన ఆధారాలు లేకుండా, వారిరువురి మధ్య వ్యక్తిగత గోడలు ఉన్నాయంటూ విషయాన్ని దాటవేయడం జరిగింది. ఆయాను వేరే సెంటర్లో పనిచేయుచుటకు ఏమైనా ఆర్డర్ ఇచ్చారు అని అడిగితే అలాంటి ఆర్డర్ ఏమి ఇవ్వలేదంటూ సమాధానం ఇవ్వడంతో చర్చనీయాంశంగా మారింది. ఇద్దరి తీరిపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో సిడిపిఓపై సూపర్వైజర్ పై విచారణ చేపట్టి ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# బౌరాపూర్ జాతర మీటింగ్ ఎవరికోసం?

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారగొండ వెంకటేష్ మార్చి 2:

ప్రతి ఏడాది బౌరాపూర్ చెంచుపెంటలో వెలసిన భ్రమరాంబిక ఆలయం దగ్గర ప్రభుత్వ లాంఛనాలతో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివాసి చెంచుల సమక్షంలో కన్నుల పండుగగా మూడు రోజుల పాటు కన్నుల పండుగ కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉత్సవాలు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పరిధిలోని కొనసాగుతాయి. ఉత్సవాల సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో శనివారం బౌరాపూర్ జాతరకు సంబంధించిన ఉన్నత అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా ముందస్తుగా నియోజకవర్గం లో ఉన్న ఆయా చెంచు పెంటలకు చెందిన పెద్దలకు సమాచారం ఇవ్వకుండా సంబంధిత అధికారులు తూతూ మంత్రంగానే భౌరాపూర్ జాతరకు సంబంధించిన రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం 11 గంటల వరకు మీటింగ్ ఎక్కడ ఏర్పాటు చేస్తుంద్రో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మన్ననూరు గ్రామానికి చేరుకొని మీటింగు ఎక్కడ ఏర్పాటు చేశారో అన్న విషయం కూడా ఎమ్మెల్యేకు తెలియని పరిస్థితి నెలకొంది. అంటే అధికారుల అలస్వత్వం, నిర్లక్ష్యం.. ఎంత ఉందో దీన్ని బట్టి అర్థమవుతుంది. కనీసం ఆయా చెంచుపేటల్లో ఉన్న చెంచు పెద్దలకు కూడా సమాచారం ఇవ్వకుండా అన్ని శాఖల అధికారులు భౌరాపూర్ జాతర ఉత్సవాల కోసం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకోవడం ఎవరికోసమని చెంచులు ప్రశ్నిస్తున్నారు. సంవత్సరానికి ఒకసారి జరిగే చెంచుల జాతరను సమాజంలో ఉన్న పదిమందికి తెలియపరిచే జర్నలిస్టులకు కూడా సమాచారం ఇవ్వకపోవడం సిగ్గుచేటుగా ఉందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ఐటీడీఏ అధికారులు బౌరాపూర్ జాతర ఉత్సవాలు తూతూ మంత్రంగానే జరిపిస్తారా.. లేక చెంచు పెద్దలకు ఏమైనా సమాచారం ఇస్తారా.. జాతర ఉత్సవాలు ఎలా జరుపుకుందామని చెంచులకు సమాచారం ఇచ్చి ముందుకెళ్తారా.. వేచి చూడవలసిందేనని ప్రజలు అంటున్నారు.

# తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: ఎమ్మెల్యే

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 2:

మిర్యాలగూడ మండల కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వ సభ సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి వివిధ విభాగాలకు చెందిన మండల అధికారులు, కార్యదర్శులతో మాట్లాడుతూ మండలంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. అలాగే కార్యదర్శులు అందరూ నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని మీ ఉన్నత అధికారులకు తెలియబరిచి పరిష్కరించాలి అలాగే ఎంపీడీఓ ప్రతిరోజూ కనీసం రెండు గంటలు గ్రామాల్లోని కార్యదర్శులతో మాట్లా డుతూ వారి సమ స్యలు తెలుసు కుంటూ వారికి సూచనలు చేయాలి



అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని హబ్‌గా మార్చిన వైద్యులు






(మొదటిపేజీ తరువాయి..)

విధులకు హాజరవుతున్నారు. ఇదిలా ఉండగా ఆసుపత్రి డిప్యూటీ డిఎంహెచ్వో జన్మదిన వేడుకలు ప్రభుత్వ ఆసుపత్రిలో సౌండ్ బాక్సులు పేట్టి పేద బొబ్బలతో అరుస్తు పార్టీ లాగా చేశారని చర్చనింశంగా మారింది, ఆసుపత్రికి వచ్చిన రోగులను ఎవరు కూడ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.వైద్యులు ఆసుపత్రిలో ఉన్న అన్ని గదులకు తాళాలు వేసి ఆపరేషన్ థియేటర్ హాల్ ను మాత్రం తెరచి ఉంచి.. ఆటపాటలతో డీజే మోతలతో ఆపరేషన్ థియేటర్‌ని డీజే హబ్‌గా మార్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్ కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే శనివారం మురళీధర్ పుట్టినరోజు కాబట్టి ఆసుపత్రిలో సౌండ్ బాక్స్ లు పెట్టి బిర్యానీ వండించి అందరికీ బిర్యానీ పార్టీ మరియు మందు పార్టీ ఇచ్చి సంబ రాలు చేసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎంతో మేలు జరిపే వైద్యులే ఈ విధంగా ఫంక్షన్లు జరుపుకుంటే మరి వైద్యం కోసం వచ్చిన రోగులను ఎవరు పట్టించుకోవాలని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆపరే షన్ థియేటర్ ఆసుపత్రి మొత్తం దద్దరిల్లేలా సౌండ్ బాక్సులు పెట్టి ఇస్ ద లెజెండ్ అనే నినాదంతో డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు సిబ్బంది తెలిపారు. అసలు వైద్యులు ఉన్నది ప్రజలకు వైద్యం అందించేందుకు లేక వైద్యులు మందు పార్టీలతో భజనలు చేసుకునేందుకు అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**వైద్యం కోసం వచ్చాను.. తాళాలు వేశారు..**

పెద్దవంగర నుండి వైద్యం కోసం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాను.కానీ ఆసుపత్రిలో అన్ని రూములకు తాళాలు వేసి వెనక ఆపరేషన్ థియేటర్ హాల్లో సౌండ్ బాక్సులు పెట్టి పార్టీ చేసుకుంటున్నారు. వైద్యం కోసం వచ్చిన నన్ను మాత్రం ఎవరు కూడా పట్టించుకోలేదు. దయచేసి ప్రజలకు మేలు జరిగే విధంగా వైద్య సేవలు అందించే విధంగా సంబంధిత అధికారులు మేలు చేయాలని కోరుకుంటున్నాను.

# ప్రజా పాలన దరఖాస్తు సవరణకు వెసులుబాటు కల్పించాలి




నల్లగొండ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 2:

ప్రభుత్వం ప్రకటించిన మరో రెండు గ్యారెంటీలకు సంబంధించి ప్రజా పాలన దరఖాస్తులలో వివరాలను సరి చేసేందుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మునిసిపల్ వార్డులలో సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా పాలన సందర్భంగా లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులలో ఏదైనా కారణం చేత వివరాలు ఇవ్వని, ప్రత్యేకించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కు సంబంధించి ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నంబరు, విద్యుత్ వినియోగదారు నంబరు ఇవ్వనట్లయితే ఇప్పుడు ఏర్పాటు చేసే సేవ కేంద్రాల ద్వారా సమాచారాన్ని సరిచేయాలని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేయని వారు ఇప్పుడు ఇవ్వవచ్చని చెప్పారు. ఇందుకుగాను అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ వార్డులలో సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సదరు సేవా కేంద్రాలలో ఒక డిటిపి ఆపరేటర్, ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి దరఖాస్తులలో తప్పులను సరిచేయాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఏలాంటి లీకేజీ, మాల్ ప్రాక్టీస్ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్ ను అనుమతించవద్దని, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రానికి బయట ఉంచాలని, ఒకవేళ ఎక్కడైనా పరీక్ష కేంద్రాల్లో పొరపాట్లు జరిగినట్లయితే సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పరీక్షలకు సంబంధించి వచ్చే అపోహలు, అవాస్తవల పై తక్షణమే స్పందించేందుకు జిల్లా స్థాయిలో క్విక్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు వీటి పై స్పందించి సరైన సమాచారం అందించాలని, ఇందుకుగాను సరైన నియంత్రణ చర్యలను చేపట్టాలని అన్నారు. పరీక్షలపై జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు సమీక్షించాలని చెప్పారు. రాష్ట్ర డిజిపి రవి గుప్తా మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, మొబైల్ ఫోన్ల విషయంలో పోలీసు అధికారులు ఖచ్చితంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ లను సెంటర్లలోకి అనుమతించవద్దని, అదేవిధంగా సమస్యాత్మక పరీక్ష కేంద్రాల విషయంలో మరింత ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళి, డీఈఓ బిక్షపతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణ రాష్ట్ర జై భీమ్ రావ్ భారత్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొప్పుల శ్రీనివాస్ నియామకం





(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 02: కొప్పుల శ్రీనివాస్ నియామకాన్ని ఖరారు చేసిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జడా శ్రవణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానంతో గళం విప్పుతామని కొప్పుల శ్రీనివాస్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ విధానాలపై ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తామని నూతనంగా నియమించబడ్డ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో రాబోయే కాలంలో అధికారాన్ని చేపడతామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.కొప్పుల శ్రీనివాస్ నియామకం పట్ల తెలంగాణ రాష్ట్రంలో పలు ఉద్యమ సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు..

## దశధిన కర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 02: మధిర మండలం ఆత్కూరు గ్రామంలో ఖంభంపాటి దాసు ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాంబాబు వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొల్లేపోగు సత్యానంధం,కంచెపోగు లాజరు, అరిగెల ప్రభాకర్, షేక్ సలీం తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

*భాగం సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో*



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 02: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ పరీక్షా సామాగ్రిని అందజేశారు.మండల పరిధిలోని మోటమర్రి, కలకోట, బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఏకాగ్రతగా పరీక్షలు రాయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో మండల వ్యాప్తంగా అత్యంత ప్రతిభ కనబరిచి ప్రతిమ,ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతిని ప్రకటించారు.ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది భాగం ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగం రాధాకృష్ణ, భాగం పాపారావు, భాగం నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, గండమాల రాయప్ప పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

-విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) వనపర్తి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్నంద్ లాల్ పవార్ సూచించారు. శనివారం పానగల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ వెంకటేష్ ని అడిగి ప్రశ్నించగా.. ఆయన స్పందిస్తూ 78 మంది విద్యార్థులకు గాను ఎవరూ గైర్హాజర్ కాలేదని చెప్పారు. అనంతరం జెడ్పి హై స్కూల్ మండల పరిషత్ పాఠశాలలను సందర్శించి ప్రాథమిక పాఠశాలలో జరుపుకుంటున్న స్వయం పాలన దినోత్సవంలో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ఎక్కిన దళిత బంధు లబ్ధిదారులు

-ఆగిన దళిత బంధు రిలీజ్ చేయాలి

-స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిట్టిపోగు నాగరాజు ఆధ్వర్యంలో




(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని మార్చి 02 : చింతకాని మండలంలో అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షుడు అంబేద్కర్ నాగరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించి కొబ్బరికాయ కొట్టడం జరిగింది.అంబేద్కర్ విగ్రహం నుండి ఎంపీడీవో కార్యాలయం దగ్గర ర్యాలీగా వెళ్ళటం జరిగింది.అక్కడ రోడ్డుపై బైఠాయించటం జరిగింది. అక్కడనుండి ఎంపీడీవో కార్యాలయం దగ్గరకు వెళ్ళటం జరిగింది. అక్కడి నుండి ఎంపీడీవో కి వినతి పత్రం సమర్పించి వెంటనే ఎంపీడీవో కలెక్టర్కి వినతి పత్రాన్ని ఫార్వర్డ్ చేశారు.అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన దళిత బంధు సంఘాలు మరియు మండల అధ్యక్షుడు మరి జిల్లా అధ్యక్షులు ప్రతి ఒక్కరు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నాగరాజు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఈ సంవత్సరం కూడా ఎంతోమందికి సెకండ్ విడత ఇవ్వలేదు.మరి ఇప్పటివరకు కలెక్టర్ నుంచి గాని మరి మిగతా ప్రభుత్వ అధికారుల నుంచి ఇప్పటివరకు సెకండ్ విడత డబ్బులు విడుదల కాలేదు.డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాకు విడుదల చేయాలని కోరారు.ఈ ప్రభుత్వం పట్టించుకోకపోతే మళ్లీ ధర్నాకు దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళితబంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఇందిరా డైరీ ప్రాజెక్టు రూపకల్పన పై అవగాహన కార్యక్రమం



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మార్చి 02: నియోజకవర్గం లో ని డిప్యూటీ సీఎం భట్టీవిక్రమార్క, డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన బోనకల్ మండల కేంద్రంలో నిర్మించబోయే ఇందిరా డైరీ ప్రాజెక్ట్ గురించి మండల కేంద్రంలో స్నేహాంజలి మండల సమైక్య కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ డి సీతక్క ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్,అడిషనల్ డి ఆర్ డి ఓ బాలస్వామి, డిపిఎం లు వేణుగోపాల్, సతీష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా డైరీ ప్రాజెక్టు రూపకల్పనపై జరుగుతున్న వివిధ దశలను వివరించారు. ములుగు జిల్లా నుండి ఈ సమావేశానికి హాజరైన డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, అడిషనల్ డిఆర్డిఓ బాలస్వామి, నూరుద్దీన్ లను బోనకల్ స్నేహాంజలి మండల సమైక్య సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం లు జె. లక్ష్మణరావు, పద్మలత, ఇందిరా డైరీ మండల సమాఖ్య ల నుండి అన్నపూర్ణ, లలిత, అర్చన, చాంద్ బీ, రెహాన, రమణ, రజని, ఆదిలక్ష్మి, కమలాకర్, జాన్సీ బాయ్, పుల్లయ్య ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు గాలికుంటు వ్యాధి చికిత్సలు

(నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మార్చి 2:

మూగజీవాలకు సామూహిక ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ చేపట్టేందుకు అమ్రాబాద్ మండలం పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ నేతృత్వంలో శనివారం నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో 496 ఆవులు, 108 గేదెలకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా వెటరినరి సిబ్బంది జానకి రాములు, నిర్మల, దుమోర్ల జనార్ధన్ , ఉమాపతి, గోపాల మిత్రలు పాల్గొన్నారు.



# అనుమానిత వ్యక్తులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించండి







ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి బృందంతో వాహనాలు తనిఖీలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్: బెంగళూరులోనీ జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో నగరంలో పోలీసులు తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.ఎం.ఆర్ గార్డెన్ వద్ద బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సైలు నాగేంద్రబాబు, శివశంకర్, రాజు, సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. అనుమానం ఉన్న కార్లను ద్విచక్ర వాహనాలను నిలిపి ముమ్మరంగా చెకింగ్ లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అనుమానిత వ్యక్తులను వాహనాలు కదలికలపై నిఘా పెట్టాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఎలాంటి అనుమానిత వ్యక్తులు వస్తువులు కనిపించిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు చెప్పారు.

# మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం



మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 2 : ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మరో గ్యారంటీ అమలుపై కసరత్తు చేస్తున్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి. ఇల్లు లేని అర్హులందరికీ పథకం వర్తింపజేయాలని, అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు చేయాలని సూచించారు.

ఈ పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. అందుకు సంబంధించిన నిబంధనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎంతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమావేశంలో ఉన్నారు.

# హెచ్ఎంటి చెరువు గుర్రపు డెక్కన్ తొలగిస్తాం

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, చిల్కానగర్: చిలకనగర్ డివిజన్ లో హైకోర్టు కాలనీ నుండి హెచ్ఎంటి నగర్ వైపున నాచారం చెరువులోని గుర్రపు డెక్కన్ తొలగించే పనులు పర్యవేక్షించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలో పలు చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించాలని చేసిన ప్రస్తావనకు వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం అధికారులు యుద్ధ ప్రతిపాదికన గుర్రపు డెక్కన్ తొలగించే పనులు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎంటమాలజీ విభాగం %రాజు% నరేష్ రెడ్డి, హైకోర్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# అంగన్ వాడీల బలోపేతానికి కృషి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ : సచివాలయంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు. అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం. అంగన్వాడీల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానం ఏర్పాటును పరిశీలించాలని సూచన చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టిసారించాలన్న సీఎం కోరారు. మొదటి ప్రాధాన్యతగా తీసుకుని భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# లింగమయ్యకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





అచ్చంపేట నియోజకవర్గ నేటి ప్రకాష్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 2 : నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామం అడవి ప్రాంతంలో ఉన్నటువంటి లింగమయ్య స్వామిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శనివారం దర్శించుకుని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది.

# ఇరుముడితో శ్రీశైలం బయలుదేరిన అర్చక బృందం




వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) : వనపర్తి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన వీర మరకత లింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు వినయ్ స్వామి ఆధ్వర్యంలో శనివారం వారి శిష్య బృందం ఇరుముడులతో శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు నగేష్ అదనపు కార్యదర్శి గట్టు వెంకన్న మేనేజర్ మల్లికార్జున్ లతో పాటు శివ స్వాములు కమతం చెన్నయ్య, రాము మరికొందరు స్వాములు వారికి పూలమాలలు సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు.

# తొలి ప్రయత్నం లోనే ఉద్యోగం



తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 02: తొలి ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచింది ఈ ఆడబిడ్డ. తాజాగా వెలువరించిన గురుకుల ఉపాధ్యాయ ఫలితాల్లో మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ దొంతోజు గీత టీజీటీ తెలుగు టీచర్ ఉద్యోగం సాధించింది. గతంలో జరిగిన కేజీబీవీ టీజీటీ తెలుగు పరీక్షలోనూ జిల్లాలో ప్రధమ ర్యాంకు సాధించింది. భద్రాద్రి జోన్ లో టీజీటీ తెలుగు ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది. బిడ్డ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడంపై అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.